


## ఒకప్పుడు దుర్గంధం..
# నేడు సుగంధం

- ప్రణాళిక బద్ధంగా చర్యలవల్లనే ఖమ్మం నగరాభివృద్ధి
- ముఖ్యమంత్రి ఇచ్చిన సంకల్పమే అభివృద్ధి కి నాంది
- విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం, డిసెంబర్ 6:** ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నగర అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వచ్చిన బృందంతో మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కలెక్టర్ నగర అభివృద్ధి గురించి వివరించారు. ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అమలుతో నగర రూపురేఖలు మారాయన్నారు. ఒకప్పుడు దుర్గంధభరితంగా, అపరిశుభ్రంగా వున్న గోళ్లపాడు ఛానల్, ఇప్పుడు ఆధునికీకరణ, సుందరీకరణ పనుల పూర్తితో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పార్కులతో ఆహ్లాదకర ప్రాంతంగా మారిందన్నారు. ప్రజల అవసరాలు, సౌకర్యాలు గుర్తెరిగి, తదనుగుణంగా పనులు చేపట్టినట్లు ఆయన అన్నారు. లకారం పార్క్, వైకుంఠదామాలు, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లు, ఫుట్ పాత్ లు, ప్రతి డివిజన్ లో పార్కులు, పార్కుల్లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, మొక్కలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పాలనా పరంగా ఆన్లైన్ ద్వారా వేగంగా సేవలు అందిస్తున్నట్లు

- మిగతా 2లో




## రేపటి నుంచి పోలీస్ రిక్రూట్మెంట్
# సామర్థ్య పరీక్షలు

- శారీరిక సామర్థ్య పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి..
- ట్రైల్ రన్ ప్రారంభించి పరిశీలించిన పోలీస్ కమిషనర్
- అడ్మీట్ కార్డు వున్న అభ్యర్థులను మాత్రమే లోనికి అనుమతి
- దేహదారుఢ్య పరీక్షలకు 24733 మంది అభ్యర్థులు
- సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో మరింత పారదర్శకత
- మొదటి రోజు ఆరు వందల మంది అభ్యర్థులు క్రమంగా పదమూడు వందల మంది అభ్యర్థులు
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):** శారీరిక సామర్థ్య పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. పోలీసు ఉద్యోగార్థులకు డిసెంబర్ 8 నుండి దేహదారుఢ్య పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం పరేడ్ గ్రౌండ్స్ లో ట్రైల్ రన్ నిర్వహించారు. ఖమ్మంలో పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించే పరీక్ష లకు ఉభయ జిల్లాల నుంచి 24,733 మంది అభ్యర్థులు హాజరవుతారని, వీరిలో పురుషులు 20,033 మంది, మహిళలు 4,700 మంది ఉన్నారని అన్నారు. ముందుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమీపంలోని శివాలయం వద్ద బందోబస్తు విధులలో వున్న పోలీస్ సిబ్బంది ఆడ్మీట్ కార్డు వున్న అభ్యర్థులను వారికి టోకెన్ నెంబర్

- మిగతా 2లో

## తెలంగాణపై
# ఎందుకీ వివక్ష..?

- విభజన హామీలు, పెండింగ్ నిధులపై సమగ్రంగా చర్చించాలి
- కేంద్రం ఆంక్షలతో తెలంగాణకు రూ.40 వేల కోట్లు నష్టం
- తెలంగాణ ప్రయోజనాలు దెబ్బ తీస్తే ఊరుకోం...
- చర్చించి తెలంగాణాకు న్యాయం చేయాలి
- అఖిల పక్ష సమావేశంలో తెరాస లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు డిమాండ్

**ఖమ్మం,డిసెంబర్ 6:** తెలంగాణా ప్రయోజనాలకు సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న అన్ని అంశాలపైనా పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సమగ్ర చర్చ జరిపి, తెలంగాణాకు న్యాయం చేయాలని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నుంచి జరగనున్న శీతాకాల సమావేశాలను పురస్కరించుకొని మంగళవారం



న్యూఢిల్లీలో స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశం లో ఎంపీ నామ టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష హెూదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తెలంగాణాకు సంబంధించి ఎంతో కాలంగా కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న అన్ని విభజన అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని

- మిగతా 2లో



## దళిత బంధు యూనిట్లతో
# ఆర్థికంగా ఎదగాలి

- యూనిట్లను ప్రారంభించిన కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 6(విజయం):** దళితబంధు యూనిట్లతో ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చింతకాని మండలం రామకృష్ణాపురం, ఆనంతసాగర్ గ్రామాల్లో పర్యటించి, గ్రౌండింగ్ అయిన దళితబంధు యూనిట్ల నిర్వహణను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

- మిగతా 2లో


# ఒకప్పుడు దుర్గంధం.. నేడు సుగంధం

**(మొదటి పేజీ తరువాయి)**

ఆయన అన్నారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ప్రారంభోత్సవ సందర్భంలో ముఖ్యమంత్రి నిజామాబాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం పట్టణాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ప్రజల అవసరాలకు మార్కెట్లు, వైకుంఠదామాలు, పార్కులు, ప్రజలు ఏం కోరుకుంటున్నారు, ఇంకా ఎం అభివృద్ధి చేయాలని ఒక ఎడ్యుకేషన్ టూర్ లా ఖమ్మం నకు వచ్చినట్లు తెలిపారు. తాను 2017 లో ఖమ్మం వచ్చినట్లు, అప్పటి ఖమ్మం కు ఇప్పటి ఖమ్మం కు చాలా






కార్పొరేషన్ కి రూ. 100 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు, ఇటీవల కార్పొరేషన్ అభివృద్ధి సమీక్ష సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి రావాల్సిందిగా ఆదేశించారన్నారు. అట్టి ఆదేశాల మేరకు ఖమ్మం నగరానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నగరంలో ప్రజలకు ఉపయోగపడే చాలా మంచి పనులు జరిగినట్లు ఆయన అన్నారు. లకారం చాలా సుందరంగా ఉన్నట్లు, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి చాలా అద్భుతం అని ఆయన తెలిపారు. ఇక్కడి క్షేత్ర పరిశీలనను చూశాక, నిజామాబాద్ నగర ప్రజలకు అవసరాలకు తగ్గట్టు, ముఖ్యమంత్రి ఇచ్చిన రూ. 100 కోట్లు ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తేడా ఉన్నట్లు ఆయన అన్నారు. ఐటి హబ్, మార్కెట్లు, సుడా పార్క్, బస్ స్టాండ్, గోళ్లపాడు ఛానల్, టెక్నాలజీ వాడడం చాలా అభివృద్ధి చెందిందని అన్నారు.నగర అభివృద్ధిని క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన నిజామాబాద్ జిల్లా బృందానికి మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నగరంలో చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నిజామాబాద్ నుండి వచ్చిన వారిలో నిజామాబాద్ నగర మేయర్ దండి నీతూ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ చిత్రా గుప్తా, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు యూనిట్లతో ఆర్థికంగా ఎదగాలి

**(మొదటి పేజీ తరువాయి)**

దళితబంధు పథకంతో నెలకొల్పిన యూనిట్లను మంచిగా నిర్వహించు కుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో గ్రౌండింగ్ అయిన జిరాక్స్, డిటిపి సెంటర్, కాంక్రీట్ లిఫ్టర్, జెసిబి, గొర్రెలు, టెంట్ హౌస్, గూడ్స్ ట్రాలీ, డీజే, ఎలక్ట్రికల్ షాప్, కార్లు మొదలగు యూనిట్లు పరిశీలించి, లబ్ధిదారులతో యూనిట్ల అభివృద్ధి గురించి, లాభాల గురించి అడిగి ఎదగాలన్నారు. మొదటి దశలో యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు డబ్బులు ఇచ్చామని, మిగిలిన మొత్తం మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. లాభాదాయకమైన యూనిట్లను నెలకొల్పి లబ్ధిదారులు స్వయంకృషితో యూనిట్లను బాగా అభివృద్ధి చేసుకోని, మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. ఆనంతసాగర్ గ్రామంలో దళితబంధు పథకం ద్వారా నారపోగు లక్ష్మీకి మంజూరయిన కార్ ను కలెక్టర్ అందించారు.

అంతకుముందు కలెక్టర్, భారతరత్న డా. బి.ఆర్. అంబెడ్కర్






తెలుసుకున్నారు. యూనిట్ల మంజూరుకు ముందు ఏం చేసేవారు, అప్పుడు ఆర్థిక స్థితి ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల నిర్వహణ స్వయంగా చేసుకోవాలని, అప్పుడే లాభదాయకంగా ఉంటుందని అన్నారు. నిర్వహణ విషయమై శిక్షణ ఇచ్చినట్లు, అవసరమైతే అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. పశువైద్యులు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, గ్రౌండింగ్ అయిన గొర్రెలు, డెయిరీ యూనిట్లకు కావాల్సిన చికిత్సలు అందించాలని, వాటి నిర్వహణ విషయమై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల నిర్వహణకు మంజూరు మొత్తం నుండి వాడరాదని, యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయంతోనే నిర్వహించాలని అన్నారు. దళిత బంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా వర్థంతిని పురస్కరించుకుని రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ కార్యాలయం, ఆనంతసాగర్ గ్రామంలోని డా. బి.ఆర్. అంబెడ్కర్ విగ్రహాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ యూనిట్ల పరిశీలన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి ఇ. శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సహకార అధికారి విజయ కుమారి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగీలాల్, గ్రామ సర్పంచ్ లు కుటుంబ రావు, మంగతాయమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి పోలీస్ రిక్రూట్మెంట్

# సామర్థ్య పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇచ్చి పోలీస్ కళ్యాణ మండపంలోనికి అనుమతిస్తారని తెలిపారు.యాభై మంది అభ్యర్థులను ఇద్దరు రన్నర్స్ (కానిస్టేబుళ్లు) గ్రౌండ్స్ లో ఏర్పాటు కౌంటర్ల వద్ద తీసుకెళ్తారని తెలిపారు. అభ్యర్థుల డాక్యుమెంట్ పరిశీలన, బయోమెట్రిక్ తర్వాత ప్రతి అభ్యర్థికి చేతికి చీప్ తో కూడిన రిస్ట్ బ్యాండ్, డిజిటల్ చిప్ తో కూడిన ఆర్ఎఫ్ ఐడీ బ్యాండ్స్ అటాచ్ చేస్తారని




తెలిపారు.అనంతరం పురుష అభ్యర్థులకు1,600 మీటర్లు, మహిళ అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహిస్తారని, నిర్ణీత సమయంలో పరుగు పూర్తి చేసిన వారందరికి "ఎత్తు" కొలుస్తారని తెలిపారు. నిర్ణీత ఎత్తు ఉన్న వారిని తదుపరి లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలకు అనుమతిస్తారని తెలిపారు. కీలకమైన ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్(పీఈటీ), ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్ (పీఎంటీ) ప్రతి ఇవెంట్ లో అర్హత సాధించాలని తెలిపారు. ఇవెంట్ వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణలో వుంటుందని, అదేవిధంగా ఏసీపీ స్థాయి అధికారిని ఇవెంట్ వద్ద నియమించినట్లు తెలిపారు. మొదటి రోజు ఆరు వందల మంది,రెండవ రోజు, ఎనిమిది వందల మంది, క్రమంగా 13 వందల మంది అభ్యర్థులు దేహధారుడ్య పరిక్షలకు హాజరవుతారని తెలిపారు. రిక్రూట్మెంట్ బోర్డు అభ్యర్థులకు కేటాయించిన తేదీలలో హజరు అయ్యేలా సమయపాలన పాటిస్తూ.. తమతో పాటు అడ్మిట్ కార్డ్/ఇంటిమేషన్ లెటర్ , (డాక్యుమెంట్స్) పార్ట్–II అప్లికేషన్ నుండి మరియు సంబంధిత సర్టిఫికెట్ల యొక్క సెల్ఫ్ అటెస్టెడ్ ఫోటోకాపీలను పీఎంటీ, పీఈటీ కోసం అభ్యర్థిని అనుమతించే సమయంలో ప్రతి అభ్యర్థి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ప్రసన్న కుమార్, సీసీఎస్ ఏసీపీ రవి, ఆర్ఐ లు రవి, శ్రీనివాస్, సాంబశివరావు, తిరుపతి, శ్రీశైలం, సిఐలు చిట్టిబాబు, ఆశోక్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, యూనిట్ డాక్టర్ జితేందర్ పాల్గొన్నారు.

# తెలంగాణపై ఎందుకీ వివక్ష..?

(మొదటి పేజీ తరువాయి)

నామకేంద్రాన్ని కోరారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల్లో ఇంతవరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. పైగా తెలంగాణా ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా కేంద్రం వ్యవహరిస్తుండడం పట్ల మండి పడ్డారు. తెలంగాణా ఆర్థిక మూలాలు దెబ్బతినే విధంగా ఉద్దేశపూర్వకంగా కేంద్రం వ్యవహరించడం పట్ల నామ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడి 8 ఏండ్లయినా ఏ ఒక్క విభజన హామీ అమలు చేయక పోవడం పట్ల నామ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎందుకు తెలంగాణపై ఈ వివక్ష అని ప్రశ్నించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్శిటీ, ఐఐఎం స్థాపన తదితర హామీలు ఏమయ్యాయని ప్రశించారు. వీటన్నింటిపై ఈ సమావేశాల్లో నే చర్చించి, తెలంగాణా కు న్యాయం చేయాలని నామ కోరారు. అంతేకాకుండా రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేయడం లేదన్నారు.వెంటనే విడుదల చేయాలని కోరారు. రుణాలు పొందే విషయంలో కూడా లేనిపోని ఆంక్షలు విధించి, వివక్షతే చూపిస్తున్నారని అన్నారు.ఈ అంశంపైనా కూడా చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలను ఆతలాకుతలం చేస్తున్నాయని, ఇందుకు సంబంధించి ప్రత్యేక చర్చ జరపాలన్నారు.ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,విద్యుత్ సంస్కరణలు, కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, నిరుద్యోగం, కుల గణన, రిజర్వేషన్లు, తదితర అంశాలపై సమగ్రంగా చర్చించాలన్నారు. కేంద్రం కొర్రీలతో తెలంగాణా ఆర్థికంగా నష్ట పోవాల్సి వస్తుందన్నారు.కేంద్రం మొకలొడ్డడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి రూ.40 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని నామ పేర్కొన్నారు. అన్ని అంశాలపైన చర్చించి, తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని నామ కేంద్రాన్ని కోరారు.

VTV VijayamTV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

# మంత్రి పువ్వాడ విజన్‌కు హాట్సాఫ్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

- **తక్కువ సమయంలో ఇంత అభివృద్ధి ఎలా సాధ్యం అయిందని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న బృందం.**
- **అభివృద్ధిని చూడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడం మామూలు విషయం కాదంటున్న ప్రజాప్రతినిధులు.**
- **ఖమ్మం అభివృద్ధిని సందర్శించిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు,అధికారులు..**

**(ఖమ్మం-విజయం న్యూస్):** మునుపెన్నడూ లేనంత అభివృద్ధి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు సాధించింది ఖమ్మం.ఖమ్మం నియోజకవర్గ స్వరూపం పూర్తిగా మారిపోయింది.

ఖమ్మం మున్సిపాలిటీ ఇతర మున్సిపాలిటీ లకు ఆదర్శంగా నిలిచింది.ఖమ్మం లో జరిగిన అభివృద్ధిని స్వయంగా పరిశీలించేందుకు నిజామాబాద్ మేయర్ దండు నీతు కిరణ్, ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ %ఏ% మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా,మున్సిపల్ డీఈ లు, ప్రణాళిక,టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు ఖమ్మం వచ్చి స్వయంగా లకారం ను సందర్శించి అద్భుతమని కితాబులిచ్చారు. పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నుంచి అనతి కాలంలోనే మంత్రిగా తెరాస ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో గడచిన మూడేళ్లలో ఖమ్మం అభివృద్ధికి చిరునామాగా నిలిచింది. అభివృద్ధి, సంక్షేమంపైనే ప్రత్యేక దృష్టి సారించి, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మంత్రి పువ్వాడకు ఖమ్మం ప్రజలు నీరాజనాలు పలుకుతారు.

అభివృద్ధి అంకెల్లో చివరి సంఖ్యగా ఉన్న ఖమ్మంను మొదటి వరుసలో నిలిపి ఇతర కార్పోరేషన్ లు చూసి నేర్చుకునే స్థాయికి ఎదిగి, ఇతర కార్పోరేషన్ లకు స్ఫూర్తిదాయకం నిలవటం ఖమ్మం చరిత్రలో ఇదో కలికితురాయి. ఖమ్మం ఎంతలా అభివృద్ధి చెందిందంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ గారే స్వయంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి ప్రణాళిక స్థాయి




సమావేశంలో ప్రస్తావించడం ఖమ్మం ప్రగతికి ప్రోగ్రెస్ రిపోర్ట్. ఒకప్పుడు ఆగం ఆగం గా ఉన్న ఖమ్మం నేడు చూడండి ఎంత అద్భుతంగా చేశారో.అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యాలకు యావత్ సభ నివ్వెరపోయారంటే ఖమ్మం ఏ స్థాయిలో ప్రగతి సాధించింది అవగతం అవుతుంది. అందుకు శక్తివంచన లేకుండా కృషి చేసిన మంత్రి పువ్వాడ ఆలోచనా విధానానికి సలాం కొట్టాల్సిందే. మన అభివృద్ధిని ఇతర జిల్లాలకు ఆదర్శంగా చూపడం ఖమ్మం నగర ప్రజలకు గర్వకారణం.

మన అభివృద్ధిని స్వయంగా చూసేందుకు నిజామాబాద్ నుండి జిల్లా కలెక్టర్, వివిధ చైర్మన్‌లు, ఎమ్మెల్యేలు, మున్సిపల్, ప్రణాళిక, టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు ఖమ్మం వచ్చి స్వయంగా లకారం,మినీ లకారం (వాకర్స్ పారడైస్), గొల్లపాడు ఛానల్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్,శ్రీ కాళోజి నారాయణ పార్క్,ఖానాపురం ఎన్ఎస్పి వాక్కువే, బల్లేపల్లి వైకుంఠధామం, పాండురంగాపురం బస్తి దవాఖాన,ఐటి హబ్,టి.ఎస్ ఆర్.టి.సి బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్ వెజ్ మార్కెట్, తెలంగాణకు హరితహారం భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నర్సరీ లను సందర్శించి ఇప్పటి వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. అభివృద్ధిలో ఎక్కడో అట్టడుగున ఉన్న ఖమ్మంకు ఇంతటి కీర్తిప్రతిష్టలు దక్కడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి నగర ప్రజలు సర్వదా హర్షధ్వానాలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతం,ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ సురభి,కార్పొరేటర్లు గజ్జల లక్ష్మీ వెంకన్న,రుద్ర గాని శ్రీదేవి ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్లయ్య,మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లేశ్వరి, పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు డి.ఈ లు రంగారావు,స్వరూప రాణి,ధరణి కుమార్,నవ్య జ్యోతి,ఏ.ఈలు సతీష్,కుమార్,మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కరుడి ఆశయ సాధన కోసం పనిచేద్దాం

- **అందర్ని ఐక్యం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్**
- **ఆయన ఇచ్చిన రిజర్వేషన్లే నేటి పేదలకు వరంగా మారాయి**
- **ఖమ్మం డిసిసి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భట్టి విక్రమార్క**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతి జ్ఞుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్నడా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పనిచేయాలని, ఆయన ఆశయాలను అమలు చేసే విధంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ ఖమ్మం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంజీవరెడ్డి భవనంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో పుట్టడం భారతదేశ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు ఆయన చూపిన మార్గం ఈ దేశానికి అందించిన రాజ్యాంగమని అన్నారు. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడమే కాకుండా ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమానత్వంతో కూడిన స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన లౌకికవాదం, సర్వసత్తాక గణతంత్ర భారతదేశాన్ని అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కల్పించిందన్నారు. మహిళలకు కావలసిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని, కార్మికులకు కల్పించాల్సిన హక్కులు



సంక్షేమం తో పాటు కార్మికుల రక్షణకు కల్పించాల్సిన చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. బలహీన వర్గాలకు కావలసిన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించారని, ప్రతి మనిషి స్వేచ్ఛగా స్వతంత్రంగా ఆలోచన చేయడమే కాకుండా వారి ఆలోచనలకు అనుగుణంగా నమ్మిన ధర్మాన్ని స్వేచ్ఛ గా ఆచరించే హక్కు రాజ్యాంగం ద్వారా కల్పించారని గుర్తు చేశారు. దేశంలో నిషిద్ధ విప్లవానికి కారణమైన గ్రంథం రాజ్యాంగం. ఈ మహా గ్రంథం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, అంబేద్కర్ ఆలోచనలు పాటించడం, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్యం, బొడ్డు బొందయ్య, కార్పోరేటర్లు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, నాయకులు మద్ది మల్లారెడ్డి, ఏటూకురి రవికుమార్, లక్ష్మణ్ తదితరులు హాజరైయ్యారు.




## దివ్యాంగులకు
# బస్సు పాసుల పంపిణీ

**కామేపల్లి డిసెంబర్ 06(విజయం న్యూస్):** కామేపల్లి గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులకు రాయితీతో కూడిన బస్సు పాసులను పంపిణీ. ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ బస్సు పాసులను పంపిణీ చేసినట్లు ఆర్టీసి సిబ్బంది విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రాందాసు వెలుగు ఎపిఎం కట్టా సురేంద్రబాబు, ఆర్టీసీ ఖమ్మం డిపో సిబ్బంది ఎం రవీంద్రనాథ్, ఐ రాజీవ్, వై భుజంగర్, వెలుగు సిబ్బంది దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# పట్టుదలతో సాధన చేయండి..సక్సెస్ ఖాయం

- శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు సూచించిన కూసుమంచి సీఐ



**(కూసుమంచి -విజయం న్యూస్):** కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల నుంచి నడుస్తున్న ఎస్సై /కానిస్టేబుల్ ఫిజికల్ ఈవెంట్స్ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా కూసుమంచి సిఐ సతీష్ పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ సాధనకు మెలుకువలు, జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. సీఐ సతీష్ మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా కందాళ ఫౌండేషన్ వారు మీకోసం అన్ని వసతులతో ట్రైనింగ్ కొరకు గ్రౌండ్ ఏర్పాటు చేశారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఫిజికల్ ఈవెంట్ టెస్ట్ లో క్వాలిఫై అయ్యి ఉద్యోగం సాధించాలి అని కోరారు.. కష్టపడితేనే ఉద్యోగం అని బ్రోకర్లను దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు

టిఆర్ఎస్ మండల ప్రధాన సెక్రటరీ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంతం మీద అభిమానంతో ఈ ప్రాంత నిరుద్యోగులు అత్యధిక ఉద్యోగాలు సాధించాలని తపనతో కందాళ ఉపేందర్ రెడ్డి 75 రోజులపాటు 1500 మంది విద్యార్థులకు అన్ని పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ను ఏర్పాటు చేశారు..అలాగే అక్కడితో ఆపకుండా ఎస్సై కానిస్టేబుల్ ఫిజికల్ ఈవెంట్స్ కు క్వాలిఫై అయిన నిరుద్యోగుల కొరకు గ్రౌండ్ ఏర్పాటు చేసి ముగ్గురు పిఈటి ఆధ్వర్యంలో నాణ్యమైన శిక్షణ ఏర్పాటు చేశారు .ఇలాంటి మనసున్న గొప్ప ఎమ్మెల్యేకు మీరు ఉద్యోగాలు సాధించి భవిష్యత్తులో అండగా ఉండాలని వారు కోరారు.

కందాళ ఫౌండేషన్ ప్రతినిధి కృషిధర్ రెడ్డి( స్టాలిన్) మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో నిరుద్యోగులు అత్యధిక ఉద్యోగాలు సాధిస్తే ఎమ్మెల్యే చాలా సంతోషిస్తారు.

అన్నిసార్లు సక్సెస్ అవ్వలేము కానీ సక్సెస్ అవ్వడానికి మనం 100% ప్రయత్నించాలి...మీరు సక్సెస్ అవ్వడానికి ఎమ్మెల్యే గారు 75 రోజులపాటు ఉచిత కోచింగ్ ఇప్పించారు, ఎస్సై కానిస్టేబుల్ ఫిజికల్ ఈవెంట్స్ క్వాలిఫైడ్ నిరుద్యోగులకు ఉద్యోగం సాధించే విధంగా ప్రాపర్ గైడెన్స్, మెటీరియల్, కోచింగ్ ఇచ్చాము. మీరు గట్టిగా ప్రయత్నిస్తే 100% ఉద్యోగం సాధించవచ్చు. గత నెల రోజుల నుంచి సిఐ సతీష్ మమ్మల్ని ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపారు వారికి ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు బాలకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటి జాదవ్ క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజనీతిజ్ఞుడు, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

- ప్రపంచ దార్శనికులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్
- సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో పీవి కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి.

**మణుగూరు రూరల్ డిసెంబర్ 6 (విజయం న్యూస్):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, దార్శనికులు, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన్ని స్మరించుకోవటం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యతని సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షులు మాలోత్ రాముడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం పివి కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి సభ నిర్వహించారు. సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ ఏరియా లైజన్ ఆఫీసర్ ఇస్లావత్ సతీష్ కుమార్ మాట్లాడుతూ భారత సమాజానికి స్వేచ్ఛ , సమానత్వం, సౌభ్రాతృత్వం హక్కుగా ఇచ్చారని అంతేకాకుండా అడిగితేనే దేవుడు వరాలు ఇస్తాడని అడగకుండా అణగారిన వర్గాలకు వరాలిచ్చి చీకటి బ్రతుకులు వెలుగు నింపిన దేవుడని అందరి అభ్యున్నతికి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కార్యక్రమానికి ముందు బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్టీ ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్ ఈ సతీష్



కుమార్, మణుగూరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సింగరేణి వైద్యులు ఇన్నయ్య, సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ బి మోహన్, డి హరిలాల్, జి రాజ్ కుమార్, డి కృష్ణ, పాల్, డి వెంకటేశ్వర్లు, జే చందు,జె రాందాస్,సందీప్, సిద్దయ్య రామారావు , గ్లాడ్ స్టన్, సామాజిక కార్యకర్త లు నా సర్ పాషా, మంగీలాల్ , ఎస్ కుమారస్వామి, రాజేష్, రామారావు,సాగర్, రాము,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...



**అశ్వాపురం, డిసెంబర్ 6, (విజయం న్యూస్):** భారత రాజ్యాంగ రూపకర్త బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత భారతరత్న, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను అశ్వాపురం, మల్లెలమడుగు, మిట్టగూడెం గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు, మండల పరిషత్ కార్యాలయం, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటాలకు మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ అంబేద్కర్ మనకు ఇచ్చిన హక్కుల వల్లే భారత దేశంలో బడుగు బలహీన వర్గాల ఆనాటి దుస్థితిని గమనించి అంబేద్కర్ వారి అభ్యున్నతికి రాజ్యాంగంలో ఎన్నో హక్కులను కల్పించారు. తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేసి వారి అభ్యున్నతికి అనుక్షణం పరితపించిన మహనీయులని, అన్ని వర్గాల ప్రజలకు దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగం రచించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితమైన నాయకుడు కాదని అన్ని వర్గాలకు సమానమైన హక్కులు కల్పించిన ఘనుడు అని కొనియాడారు. వేరు వేరు కార్యక్రమం లో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ కమటం నరేష్, , టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున్ రావు ,నక్కన బోయిన పాపారావు, రావులరాధమ్మ, యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మిట్ట గూడెంలో కళ్యాణపురం సర్పంచ్ బుక్య బుజ్జి, చింతివ్యాల కాలనీ సర్పంచ్ పాయం భద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఇసంపల్లి కృష్ణ, టీఎంజేఏసీ నాయకులు గద్దల నాగేశ్వరరావు, దేపంగి వెంకటరమణ, ఇసంపల్లి సురేష్, వెన్నె సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.




## బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్):** బూర్గంపాడు మండల కేంద్రంలో జరిగింది వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 1956న నాగపూర్ లో లక్షల మంది అనుసురులతో హిందూ మతాన్ని వదిలి బౌద్ధం స్వికరించారు.నాగపూర్ నాగ జాతి ప్రజలు జీవించిన భూమి గనుక వారంతా. బౌద్ధులు కనుక తను బౌద్ధం స్వీకరించటానికి నాగపుర్ ఎంచుకున్నానని ప్రకటించారు. అంతేగాని నాగపూర్ లో డిసెంబరు 6న 1956 ఆరున అంబేద్కర్ ఆయన మరణం అనేక ఓ కుట్ర ఉందని ఆయన మరణించిన నాటి నుండే నేటిదాకా ఒక ఆరోపణ ఉంది ఆరోపణ నిజం కాదని అంటూ భారత ప్రభుత్వం గానీ ఇటు ఆరోపించబడిన వర్గాలు గాని ఆధారాలు వివరణలు ప్రజల ముందు పెట్టలేదు అందువల్ల అనుమానాలు అనుమానాలు గానే ప్రజలు మనసులో సజీవంగా ఉన్నాయి అంబేద్కర్ ఫోటోకు పూలదండ వేసి జోహార్లు అర్పించాం గంజి బాబు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యా రాము,సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, కెవిపిఎస్ మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళ అర్పించారు. అనంతరం అంబేద్కర్ యొక్క గొప్ప తనాన్ని వర్ణించారు రాజ్యాంగ రచయిత బడుగు బాలబీనా



వర్గాల ఆశ జ్యోతి, దళితులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన పడ్డ కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు.యువత అందరూ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు సాలయ్య, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహారావు, జక్కం సుబ్రహ్మణ్యం, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి కుమ్మరపల్లి నాగరాజు, బర్ల సత్యనారాయణ,ఇసంపల్లి వెంకటేశ్వర్లు,బర్ల ప్రవీణ్,బిట్రా సాయిబాబు,చెక్క నరసింహారావు మేక పున్నం, వేణు,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ మిత్రులందరికీ ఆహ్వానం "టి యు డబ్ల్యు జె" (టీజేఎఫ్) పాలేరు

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 6 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం టీజేఎఫ్ డివిజన్ మహాసభ జయప్రదం చేయాలని మండలంలో సమావేశం నిర్వహించారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన టీజేఎఫ్ సమావేశంలో డివిజన్ నాయకులు నూకల దాన కరుణ పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగే "టీజేఎఫ్" పాలేరు డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ "టీజేఎఫ్" ఫోరం ప్రారంభం అయిన నాటి నుండి పత్రికల్లో పని చేసిన పాత్రికేయుల కుటుంబ ఇబ్బందులను గ్రహించి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఘనత



"తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం "టీజేఎఫ్" దేనిని అన్నారు జర్నలిస్టుల వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యలపై "టీజేఎఫ్" అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ పాల్గొని జర్నలిస్టులకు ఉన్న సమస్యల పట్ల సమాలోచనలతో చర్య ప్రతి చర్య వంటి సమన్వయం లోపించకుండా అన్ని పత్రికల పాత్రికేయులు స్నేహ భావంతో కలిగి ఉండాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం "టీజేఎఫ్" మహత్రకార్యాన్ని చేపట్టిందని ఈ మహాసభ కార్యక్రమంలో పాత్రికేయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మణుగూరు, డిసెంబర్ 6, (విజయం న్యూస్):** ఈనెల 9వ తేదీన స్థానిక వేణు రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎఫ్ మణుగూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు విచ్చేయనున్నట్లు తెలిపారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వారే కాక కొత్తగా మీడియా రంగంలోకి వచ్చినవారు కూడా సభ్యత్వం తీసు కోవాల్సిందిగా కోరారు. టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ సంఘం జర్నలిస్టులందరికీ అండగా ఉంటుందని, సభ్యత్వం కలిగిన వారందరికీ బీమా సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తామని తెలిపారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగం పాత్రికేయులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. 9వ తేదీన జరుగు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాలకు చెందిన టీయూ డబ్ల్యూజే టీజేఎఫ్ సభ్యులు విలేకరులు హాజరు కావాల్సిందిగా కోరారు.



# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో.... ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి ఘన సన్మానం

**మణుగూరు డిశంబరు 06,(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి



ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ను మంగళవారం నాడు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావుని మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి సంఘం కళ్యాణ మండపానికి నిధులు కేటాయించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా శాలు వాలతో భారీ గజమాలతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం పెద్దలు ముక్కు నరసారెడ్డి, ముల్లంగి శివారెడ్డి, నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, వెంకట్ రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర్ల రెడ్డి, ఆలేటి అశోక్ రెడ్డి , గాయం అవినాష్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి,వీటి రెడ్డి. కీసర దేవేందర్ రెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి, గణేష్ రెడ్డి, శ్యామల రామిరెడ్డి,%=%. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 6 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండలంలోని వివిధ గ్రామాలలో మేడిదపల్లి ,బీరోలు బచ్చోడు ,తిరుమలేయ పాలెం స్థానిక అంబేద్కర్ సెంటర్లలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు బీఎస్పీ ఆధ్వర్యంలో విన్నబోయిన రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు మేడిదపల్లి గ్రామంలో గ్రామ సెక్రటరీ సాలె ఉపేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు బీరోలు గ్రామంలో కమటం లక్ష్మయ్య ఆధ్వర్యంలో యూనిట్ ఆఫ్ మాల సంఘం వారు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు జల్లెపల్లిలో గ్రామ సర్పంచ్ భాషాభాయిన శైలజ ఆధ్వర్యంలో యూనిట్ ఆఫ్ మాల గాధరి బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ 66 వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు



# యువత మీ గ్రామాలకు మీరే కథానాయకులు కావాలి

**అంబేద్కర్ కు ఆర్టిఐ కమిషనర్ డా.శంకర్ నాయక్ ఘన నివాళి**

**సమాచార హక్కు చట్టంపై కమిషనర్ అవగాహన**

**కారేపల్లి డిసెంబర్6 (విజయం న్యూస్):** యువత మీ గ్రామాలకు మీరే కథానాయకులు కావాలని. విద్యార్థి దశ నుండే ఉన్నతమైన లక్ష్యం పెట్టుకోవాలని రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్.శంకర్ నాయక్ అన్నారు ఈ మేరకు మంగళవారం స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలను మధ్యాహ్నం సందర్శించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఏం శైలజ, ఆర్ ఎల్ సి అరుణ కుమారి తో కలిసి ఆర్టిఐ కమిషనర్ డా.శంకర్ నాయక్.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కష్టపడి చదివితే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా ఎదగవచ్చని తనను ఉదాహరిస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచినారు. సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే స్థాయిని అలవాటు చేసుకోవాలని చెప్పినారు సమాచార హక్కు ను ఎలా వినియో గించుకోవాలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించినారు.అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో కాలక్రమేనా మారుతున్న పరిస్థితులు అనగనగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞాను సద్విని చేసుకోవాల్సిన ఉత్తర బాధ్యత యువతపై ఉంది రాజ్యాంగం ప్రతి పౌరుడు కి కల్పించిన చట్టాలు హక్కులపై అవగాహన అవసరం అందులో భాగంగానే భారత దేశము ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశ రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్ 25 భాగాలు 12 షెడ్యూలతో కూడుకున్న రాజ్యాంగం ప్రపంచంలో ఎక్కడ ఏ దేశంలో ఉండదు అట్లాంటి గొప్ప దేశం ఉన్న మన దేశంలో యువత అత్యధిక జనాభా ఉండడం యువత పేదరిక నిర్మూలన నిరక్షరాస్యత నిర్మూలన దేశ ఆర్థిక అసమానతలను రూపుమాపడం కోసం దేశంలో అమాయకమైన బాలికలపై యువతులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడంలో రాజ్యాంగం మనకు చట్టాలు హక్కులపై అవగాహన ఉండి ప్రజలను సామాజిక చైతన్య పరచడంలో యువత ఎవరి ప్రాంతానికి ఎవరి గ్రామానికి ఎవరి పల్లెకు వారే కథానాయకులుగా నిలబడి సమసమాజ స్థాపనలో భాగ్య స్వాములు కావలసిన గురుతుల బాధ్యత చదువుకున్న యువకులుగా డిగ్రీ స్థాయిలో




చదువుకుంటున్న యువత మీద ఉందన్న విషయాన్ని మరొక సారి గుర్తు చేస్తున్నాను అంతేకాకుండా చదువుతోపాటు సామాజిక బాధ్యతలను కూడా తమ బాధ్యతగా యువత కృషి ఎనలేనిదిగా ఉండాల్సిన అవసరం ఉంది ఒక భుజం మీద చదువు బాధ్యతను మరో భుజం మీద సమా జంలో జరుగుతున్న సంఘటనలు రూపుమాపడంలో నిర్మూలించడంలో ముందుకు రావలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం ఇంచార్జ్ తాసిల్దార్ లక్ష్మి, ఆర్ ఎల్ సి అరుణ కుమారి, ప్రిన్సిపల్ ఏం శైలజ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యాయ శాస్త్ర కోవిదుడు, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**మణుగూరు రూరల్ డిసెంబర్ 6 (విజయంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం లోని మణుగూరు మండలం , పగిడేరు గ్రామంలో పినపాక నియోజకవర్గం బిఎస్పి అసెంబ్లీ అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర ఆధ్వర్యంలో మహనీయులు , ప్రపంచ మేధావి , న్యాయ శాస్త్ర కోవిదుడు , భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూనెం చిరంజీవి , మహిళ బి ఎస్ పి. నాయకురాలు కుంజ సంధ్య ,వాగిపోయిన రామ్ లక్ష్మి, తుర్రం కాసులమ్మ, మూతి సూరమ్మ, మరియు బిఎస్పీ కార్యకర్తలు ఈసం రాజు, కోరం హరిబాబు, కోరం వెంకట్ నారాయణ, కోరేం సాయి, కోరేం వెంకటేష్, కోరేం పవన్, చింతల నరేష్, వాగిపోయిన బాబురావు, వాగిపోయిన సర్వేష్ రావు,



పూణెం శ్రీకాంత్ , ఇర్పా పవన్, మూతి నరేందర్, పాంద్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక చైతన్య విప్లవ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

◆ **అంబేద్కర్ కు ఎమ్మెల్సి తాత మధు ఘన నివాళి**

**కారేపల్లి డిసెంబర్6 (విజయం న్యూస్):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66.వ వర్ధంతి సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్



అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి, అంబేడ్కర్ గారు దేశానికి చేసిన సేవలను నెమరు వేసుకున్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అణగారిన అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని, అంతే కాకుండా అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఎమ్మెల్సి గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు కూడా అంబేద్కర్ గుర్తు ఉండే విధంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ సమీపంలో 125 అడుగుల తన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు తాతా మధు గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్సి తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్సి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్నలు, జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, ఎంపిటీసీలు పెద్దబోయిన ఉమాశంకర్, జడల వసంత, ఉమ్మడి రమాదేవి, దారావత్ అచ్చమ్మ, శివరాత్రి పార్వతి, బానోత్ రమేష్, భూక్య శాంతి, సర్పంచులు బానోత్ కుమార్, అదేర్ల స్రవంతి, భూక్య రంగారావు గుగులోత్ పద్మ, అజ్మీర్ నాగేశ్వరరావు, మాలోత్ కిషోర్, స్వప్న, అజ్మీర నరేష్, బానోత్ మారు, యూత్ ఎస్టీ బిసి సెల్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, గుగులోత్ రమేష్, పిల్లి వెంకటేశ్వర్ల, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, గ్రామశాఖ భానోత్ వీరన్న(చక్రం), జాల సాంబ, సక్రూ, మత్రు, నాయకులు బత్తుల శ్రీనివాస్, చెవుల చందు, యువజన నాయకులు రాంకిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి



**తిరుమలయపాలెం, డిసెంబర్ 6 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంగళవారం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల, పత్రికా రిపోర్టర్ కామల్ల వీరయ్య, గాధరి బాబు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వీరయ్య మాట్లాడుతూ దళితులకు అంబేద్కర్ ఇచ్చిన హక్కుల వాల్లనే ఈరోజు సమాజంలో మంచి స్థానంలో గౌరవంతో బతుకుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏదో నామమాత్రంగా వర్ధంతి జయంతి రోజు దండలు వేసి చేతులు దులుపుకుంటున్నారనిఅన్నారు గాదరి బాబు మాట్లాడుతూ ఓట్ల కొరకే ఆయనని వాడుకుంటున్నారని రాజకీయ నాయకుల గురించి మాట్లాడారు ఏ పార్టీ వారైనా అంబేద్కర్ పేరు చెప్పి లబ్ధి పొందడానికి చూస్తున్నారని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వళ్ళ ఈరోజు తెలంగాణ ఏర్ప టానికి ప్రధాన భూమిక ఉన్నదని అందుకు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని అది ప్రతి పౌరుని బాధ్యతని అన్నారు

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాదిగ హక్కుల దండోరా

**(ఖమ్మం-విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిలి పురస్కరించుకొని మాదిగ హక్కుల దండోరా ఎంహెచ్డీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



జిల్లా కేంద్రంలో గల జెడ్పీ సెంటర్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంజీవరావు, సీతారాములు, గంగాధర్, వెంకటేశ్వర్లు, రవికుమార్, గురుమూర్తి, యాకయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించినారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

**ఏన్కూరు, డిసెంబర్ 6(విజయం న్యూస్):** మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఏసన్నపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆ గ్రామ పెద్దలు మోతుకూరి వెంకటేశ్వరరావు శంకుస్థాపన



చేశారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహ ఆవిష్కరణకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరెం సుహాసిని, ఎంపిటిసి లచ్చిరాం నాయక్, ఆరెం నాగేశ్వరరావు, ఇసనపల్లి కృష్ణ, మేడం వెంకటి, కొప్పుల వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, అయోధ్య, నరసింహారావు, జయరాజు, మోజెస్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశాల్లో సమస్యల వెల్లువ

- కొట్టిచ్చినట్టు కనపడిన అధికారులు నిర్లక్ష్యం
- తూతూ మంత్రంగా నివేదికలు
- అధికారుల తీరుపై అసహనం ఎమ్మెల్సీ తాతా మధు



**కారేపల్లి డిసెంబర్6 (విజయం న్యూస్):** కారేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మాలోత్ శకుంతల అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ముఖ్య అతిథులుగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభ ఉన్న ప్రారంభించడం జరిగింది . వాడివేడిగా సాగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. సమర్పించిన నివేదికలపై సర్పంచులు ఎంపీటీసీలు వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా తొడీతలగూడెం సర్పంచ్ బానోత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒకరిని డిప్యుటేషన్ పై బదిలీ చేయడంపై మండల తీసుకెళ్లే క్రమంలో సంబంధిత అధికారి స్పందించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా కారేపల్లి సర్పంచ్ అదేర్ల స్రవంతి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన రాజ్యసభ సభ్యులు పార్థసారథి, గాయత్రి రవి తో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచులు ఎంపీటీసీలు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారి నుంచి సరైన సమాధానం రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాత మధు, అధికారుల నివేదికలపై ఆగ్రహం వ్యక్తం, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పనుల గురించి ఖచ్చితమైన నివేదిక ఇవ్వాలని వాటిని ప్రజాప్రతినిధులు దృష్టికి వెళ్లినప్పుడు సామాన్య ప్రజల వరకు చేరుతాయని తెలిపారు. అధికారులు తమ విధులు పట్ల పూర్తి బాధ్యత విధంగా ఉండాలని, ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి...

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు..



**మణుగూరు డిశంబరు 06, (విజయం న్యూస్):** మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆరెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ను మంగళవారం నాడు మండలంలోని సమితి సింగారం గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోపాటు ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని అతిపెద్ద పాఠశాల అయిన మా పాఠశాలలో కొన్ని వసతులు లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అందుకు సంబంధించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలకు అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేనందుకు రూ.7,289 కోట్ల రూపాయల కేటాయిస్తుందని ఆయన అన్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని, పాఠశాలలో కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు లక్ష్మీనారాయణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఆరోపణలు అవాస్తవం

- బీఎస్పీ జోనల్ మహిళా కన్వీనర్ కొల్లూరి రజిత

**ఖమ్మం, డిసెంబర్ 6(విజయం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై మాజీ బీఎస్పీ మహిళా నాయకురాలు విజయ్ కుమారి పత్రికా ముఖంగా చేసిన విమర్శలు,




ఆరోపణలు పూర్తిగా అవాస్తమని బిఎస్పి జోనల్ మహిళా కన్వీనర్ కొల్లూరి రజిత, జిల్లా కన్వీనర్ భానోత్ రజిని అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గతంలో విజయ్ కుమారి తన వ్యక్తిగత కారణాలతో బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామాను ఆమోదించమని ప్రవీణ్ కుమార్ కు పదేపదే వినతి చేసింది. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయకుమారి వినతిని రాష్ట్ర మహిళా కన్వీనర్ కు పరిశీలన నిమిత్తమై పంపారు. రాష్ట్ర కన్వీనర్లు విజయకుమారికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాచారం ఇవ్వకపోగా స్పందించలేదు. దీనిపై బీఎస్పీ నుండి విజయకుమార్ ని తాత్కాలికంగా కొంతకాలం పక్కన పెడుతున్నట్టు బిఎస్పికి చెందిన గూపుల్లో పోస్ట్ చేయడం జరిగిందన్నారు. పూర్తిగా విజయకుమారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో ఖమ్మం, వైరా నియోజకవర్గాల బిఎస్పీ రివ్యూ, సమీక్షా సమావేశం నిమిత్తం ఖమ్మానికి వచ్చిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గో బ్యాక్ ప్రవీణ్ కుమార్ గో బ్యాక్ అంటూ విజయకుమారి కొంతమంది స్థానికులు, టిఆర్ఎస్ కార్యకర్తలతో అసభ్యంగా, ఏక వచనంతో, అమర్యాదగా ప్రవర్తించడం జరిగిందన్నారు. దీనిని మహిళా విభాగం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఎస్పీ ఎదుగుదలను చూసి ఇటువంటి అసత్య ప్రచారాలు, నిరసనలు చేయడం విజయకుమారితో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం దుర్మార్గమన్నారు. బీఎస్పీ, ఆర్ఎస్పి పై విజయకుమారి చేస్తున్న అసత్య ప్రచారాలను, అబద్దాలను నమ్మొద్దని బిఎస్పీ కార్యకర్తలకు, ప్రజలకు హితవు పలికారు. బీఎస్పీలో ప్రతి ఒక్క కులానికి ప్రాధాన్యత ఉంటుందని, పని చేసే విధానాన్ని బట్టి పదవులు ఉంటాయని అన్నారు. బీఎస్పీలో ఏ ఒక్కకులాన్ని,ల్ గాని మతాన్ని గాని కించపరిచే విధానం ఉండదని అన్నారు. కులాన్ని ఆర్ఎస్పీకి ఆస్వాదించడం నీతి మాలినచర్య అని మహిళా నాయకురాలు దుయ్యబట్టారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ మహిళా జిల్లా నాయకురాలు ఉప్పల మంజుల, ఎర్రమళ్ళ నాగమణి కమటం శోభ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులు ,పురుగుమందుల
# విత్తన దుకాణాల్లో తనిఖీలు

**(కూసుమంచి -విజయం న్యూస్):** కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను కూసుమంచి ఏడిఏ విజయ్ చంద్ర, మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి ఏడిఏ మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిస్టర్లను మరియు స్టాక్ బోర్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఎరువుల క్రయవిక్రయాలను పిఓఎస్ మిషన్ ద్వారా చేయాలని సూచించడం జరిగింది. ఎరువులు మరియు పురుగుమందులు విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా రసీదును అందజేయాలని తెలపడం జరిగింది. పురుగుమందుల క్రయవిక్రయాలను రోజువారీగా స్టాక్ రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే పురుగుమందుల మరియు ఎరువుల దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. లైసెన్సులో ప్రిన్సిపల్ సర్టిఫికెట్ పొందుపరచని పురుగుమందుల అమ్మకాలు జరపరాదని హెచ్చరించారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు
# ఘనంగా నివాళ్ళు అర్పించిన బీజేపీ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం నగరంలోనే జెడ్పీ సర్కిల్లో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్



భీమ్రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని, ఆ మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గెంటేల విద్యాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, దళిత మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల్ల వీరస్వామి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, యువ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు అనంత్ ఉపేందర్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరుగౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొంతు జ్వాలా నరసింహారావు, మహిళా మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరభద్రం, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిలు నల్లగట్టు ఉపేందర్, జిల్లేల నాగరాజు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రీగన్ ప్రతాప్, ఖమ్మం త్రీ టౌన్ ప్రధాన కార్యదర్శి అంకతి పాపారావు, ఖమ్మం అర్బన్ టౌన్ ఉపాధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్, జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్, సుగుణ, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# నైపుణ్యంతోనే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటాం

- **ఐటీఐ విద్యార్థులకు ల్యాప్ టాప్ బహుకరించిన కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 6:** నైపుణ్యంతోనే పోటీ ప్రపంచంలో నిలద్రొక్కు కుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఆటో క్యాడ్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ముగ్గురు ప్రభుత్వ ఐ.టి.ఐ. విద్యార్థులకు కలెక్టర్ ల్యాప్ టాప్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధి కోసం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. లో 9 సెప్టెంబర్, 2022 నుండి మూడు నెలల పాటు డ్రాఫ్టుమెన్ సివిల్ విద్యార్థులకు నైపుణ్యం మెరుగుపర్చుటకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి శిక్షణ లో తరగతి శిక్షణతో పాటు, క్షేత్ర శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇట్టి శిక్షణ లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులు ఉరిమల్ల నాగరాజు, కందుల సంపత్, శీలం ఇందు లకు మిత్ర, సామినేని ఫౌండేషన్ ల సహకారంతో ల్యాప్ టాప్ లను కలెక్టర్ అందజేశారు. ఆసక్తి తో కష్టపడి నేర్చుకొని, శిక్షణ ను సద్వినియోగం చేసుకున్నారన్నారని కలెక్టర్ అన్నారు. శిక్షణ ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి ల్యాప్ టాప్ ఇస్తానని తెలిపిన మేరకు మిత్ర, సామినేని ఫౌండేషన్ ల సహకారంతో ల్యాప్ టాప్ లు అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, పదో తరగతి బ్యాక్ గ్రౌండ్ తో ఉన్న మేము, శిక్షణ తో ఎంతో మెరుగుపడినట్లు, స్వంతంగా



ప్లాన్ లు తయారు, సర్వే చేసే స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. తమ కాళ్లపై తాము నిలబడగలమని విద్యార్థులు ధీమా వ్యక్తం చేసి, శిక్షణ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాసరావు, సుడా టిపిఓ ఇటికాల భాస్కర్, జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు అఫ్జల్ హుస్సేన్, మిత్ర ఫౌండేషన్ నుండి కె. ప్రవీణ్, సామినేని ఫౌండేషన్ నుండి సామినేని రవి, ఐ.టి.ఐ. బోధకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదవర్గాల విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్రే నూతన జాతీయ విద్యా విధానం

- **ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వీరయ్య**
- **ఎస్ఎఫ్ఐ తీయ మహాసభలు జయప్రదం చేయండి**
- **ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వడ్రనపు మధు**

**(ఖమ్మం-విజయం న్యూస్):** ఎస్ ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా కమిటీ అధ్వర్యంలో ఐఎంఐ హాల్ లో నూతన విద్య విధానం పై సెమినార్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది.. ఈ సెమినార్ కి ముఖ్యఅతిథిగా మాజీ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వీరయ్య హాజరయ్యారు.. ఈ సందర్భంగా సెమినార్ లో మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ.. ఉన్నత విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం శరవేగంగా ప్రైవేటీకరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించడం లేదన్నారు.. ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ,ప్రైవేటు గ్లోబల్ యూనివర్సిటీలను ఆహ్వానించడం హేయమైన చర్య అన్నారు.. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ సంపన్న వర్గాలకే చదువులు అన్న మాదిరిగా పాలకుల తీరు ఉందన్నారు. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలు భారతదేశానికి రావాలని ఈ విధానం స్వాగతం పలుకుతోందనీ, తద్వారా ప్రపంచ స్థాయి ఉన్నత విద్య కోసం మన విద్యార్థులు విదేశాలకు పోవాల్సిన అవసరం ఉండదనీ, చాలా ఖర్చు తగ్గుతుందనీ, స్వదేశంలోనే విదేశీ విద్యను నేర్చుకోవచ్చని చెబుతోందన్నారం.. కానీ ఉన్నత విద్యాభివృద్ధి పేరుతో ఏర్పాటుచేసే ఈ ప్రయివేటు యూనివర్సిటీలు, అటానమస్ డిగ్రీ కాలేజీలు, విదేశీ విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్లు ఉండవు. అలాంటి ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతుల్లోని పేదలకు చదువుకునే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



విద్య రంగానికి బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించాలి ఖాళీగా ఉన్న ప్రైవేట్ యూనివర్సిటీ లని ఆపాలి ప్రభుత్వ యూనివర్సిటీ లని అభివృధి చెయ్యాలి.

ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వడ్రానపు మధు మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ 17 జాతీయ మహాసభలకు 13 నుండి 16 వరకు హైదరాబాదులోని ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగుతున్నాయి.. దేశంలోని 29 రాష్ట్రాల నుండి 800 లకు పైగా విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ మహాసభలో నాలుగు రోజుల పాటు దేశంలోని విద్య, ఉపాధి, ఇతర రంగాల గురించి లోతైన చర్చ జరుపనున్నారు. విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మౌలిక సదుపాయాలు, ప్రొఫెసర్ల కొరత, ప్రభుత్వ యూనివర్సిటీల పరిస్థితి, పైన భవిష్యత్తు ఉద్యమాన్ని కార్యచరణ రూపొందిస్తారు.. కావున విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# అంబేద్కర్‌కు ఎమ్మెల్సి తాత మధు ఘన నివాళి

- **మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు తాత మధు**

**ఖమ్మం(కారేపల్లి)-విజయం న్యూస్):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66.వ వర్ధంతి సందర్భంగా కారేపల్లి కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను నెమరు వేసుకున్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అణగారిన అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని, అంతే కాకుండా అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఎమ్మెల్సీ గుర్తుచేశారు.భవిష్యత్ తరాలకు కూడా అంబేద్కర్ గుర్తు ఉండే విధంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ సమీపంలో 125 అడుగుల తన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు తాతా మధు గుర్తు చేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా




ఆవిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్సి తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్సి సూచించారు.

అనంతరం కారేపల్లి మండల పరిషత్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ అధికారులు ఇచ్చిన నివేదికలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ అంబెడ్కర్ 66వ వర్ధంతి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 6 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సారథ్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో ముసాయిదా కమిటీ చైర్మన్ గా వ్యవహరించి భారత రాజ్యాంగ రుపకల్పనలో డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ కీలకంగా వ్యవహరించారనీ, అంబేద్కర్ అణగారిన వర్గాల తరుపున,సమాజంలో ఆసమానతల నిర్ములన కోసం సమ సమాజ స్థాపన కోసం నిరంతరంగా శ్రమీంచారనీ, భారత రాజ్యాంగాన్నీ ప్రపంచ దేశాలకు అధర్శంగా అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్నీ రుపోందించారనీ, అంబేద్కర్ అన్నీ వర్గాల ప్రజలలో చైతన్యాన్ని కలీగించి ప్రపంచ నాయకుడీగా ఎదిగారనీ కోనియాడారు,డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ చీత్రపటానికీ పూల మాలలు వేసీ ఘనంగా నివాళ్లు అర్పీంచారు ఈ కార్యక్రమంలో కోక్కీరేణీ ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ల అంబేద్కర్, ఆలస్యం నాగేశ్వరరావు,శ్రీనివాస్, కార్యాలయ సిబ్బందులు తదితరులుపాల్గొన్నారు

# సిపిఎస్ విదానం రద్దు చేయాలి

**కామేపల్లి డిసెంబర్06( విజయం న్యూస్):** నూతన జాతీయ విద్యా విధానం వల్ల కలిగే నష్టాలు గురించి సిపిఎస్ విదానం రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఎస్టి ఎఫ్ ఐ జీబు జాత నిర్వహించారు. ఈ సందర్భంగా కామేపల్లి మండలంలోని




కొమ్మినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి బి రాందాస్. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఎం. నరసింహారావు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

**కామేపల్లి డిసెంబర్ 06 (విజయం న్యూస్):** భారతరత్న, భారత రాజ్యాంగ రూపకర్త శ్రీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కొత్త లింగాల ఎస్సీ కాలనీలో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఈ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చి దళిత, బలహీన



వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహానేతని అన్నారు.

అంటరానితనం, వివక్షలత పోరా డిన మహానీయుడని, అనేక దేశాలను సందర్శించి, అన్ని మతాలకు, అన్ని కులాలకు సమానత్వంగా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, కొత్త లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమల్ల బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కమటం వీరయ్య, హెచ్ బ్రహ్మం, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోతు శివ, మా లోతు ప్రేమ్ కుమార్, మాలోతు రాము మహిళా నాయకురాలు గాజుల ముత్తమ్మ, కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో నెరవేరిన స్వరాష్ట్ర కాంక్ష

- దళిత బంధుకు అంబేద్కరే మార్గదర్శి
- చరిత్రలో నిలిచిపోయేలా అంబేద్కర్ విగ్రహం
- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెరాస లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళి



**ఖమ్మం, డిసెంబర్ 6:** పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నవభారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జీవితం నేటి నమకాలిన సమాజానికి అత్యంత అవసరమని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపీ నామ నేతృత్వంలో పార్టీ ఎంపీలు మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ జీవితం నమస్త జనులకు ఆచరణీయమన్నారు. భారత సమాజాన్ని సమూలంగా ప్రజాస్వామ్య కరించిన గొప్ప మేధావి అన్నారు. ప్రతి మనిషి ఆత్మ గౌరవంతో జీవించేలా సమన్యాయంతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. దేశం గర్వించదగ్గ ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసుకున్నామన్నారు. తెరాస ప్రభుత్వం అంబేద్కర్ చూపిన బాటలో పయనించి,దళితుల సమగ్రాభివృద్ధికి, సకల జనుల సాధికారతకు కృషి చేస్తున్నదని అన్నారు. వారి అభ్యున్నతికి బడ్జెట్లో వేయి కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. దళిత బంధుకు అంబేద్కర్ మహనీయుడే స్ఫూర్తి అన్నారు. తెలంగాణ కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకుని, సగర్వంగా గౌరవించుకున్నామన్నారు. చరిత్రలో నిలిచి పోయేలా దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ప్రతిష్టిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, విలువలు అనుసరిస్తూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తెరాన ప్రభుత్వం పాటుపడుతుందని, అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నామ కొనియాడారు.

వసుదైక కుటుంబ దృక్పథాన్ని భారత సమాజానికి అందించిన మహానీయుడు అన్నారు . అట్టడుగు వర్గాల భాగ్యవిధాత అన్నారు. యావత్ జాతికి నిత్య స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ప్రతి వర్గానికి రాజ్యాంగంలో సమాన అవకాశాలు కల్పించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్యలో లేకపోయినా మన జీవితాల్లో ఎప్పుడూ ఉంటారని అన్నారు. సమాజంలోని వివక్షపై అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని దేశానికి చేసిన సేవలను మననం చేసుకున్నారు. నిమ్న జాతుల అభివృద్ధికి ఆయన. చేసిన కృషి , సేవ అజరామం అని ఎంపీ నామ పేర్కొన్నారు.

## అగ్రకుల ఆధిపత్యాన్ని కూల్చి బహుజన రాజ్యాన్ని
# సాధించడమే అంబేద్కర్ - లక్ష్యం ఆకునూరి మురళి

**(ఖానాపురం-విజయం న్యూస్):** ఖానాపురం సెంటర్ నందు బానోత్ బద్రునాయక్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని బహుజన పొలిటికల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ ఆకులని




మురళి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం బహుజన సమాజంపై ఉంది ఇందుకోసం ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్య కార్యచరణలతో ముందుకు కొనసాగాలని అగ్రకులాల ఆధిపత్యాన్ని ఎక్కడికక్కడ కూలదోయాలని భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను సక్రమంగా ఈ ప్రభుత్వాలు అమలు చేసేంతవరకు ఉద్యమించాలని సూచించారు మరొక వక్త సాధు మాలాద్రి సామాజిక విశ్లేషకులు మాట్లాడుతూ ఈ దేశంలో కులం ఉంది వర్గం ఉంది కులవర్గ పోరాటాలను జమిలీగా చేయాలని అణగారిన కులాలను కూడగట్టి దళిత బహుజన రాజ్యం సాధించుకోవాలని అప్పుడు మాత్రమే ఈ సమాజంలో కుల నిర్మూలన జరుగుతుందని అంబేద్కర్ ఆశించారని ఆయన అడుగుజాడల్లో నడవడం అంటే కుల వర్గ పోరాటాలను స్వీకరించాలని సూచించారు మరో ఒక్క డాక్టర్ గోపీనాథ్ గారు మాట్లాడుతూ హిందుత్వాన్ని మనస్మృతిని విడనాడాలని ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బహుజనులు ఐక్యమై పూకటివేలతో పీకి వేయాలని సూచించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బహుజన రాజ్య అధికారం ఎంతో దూరంలో లేదనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు కోటేశ్వరరావు బి.డి.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి గోపె వినయ్ కుమార్, బానోత్ కిషన్ నాయక్, ఉప్పలయ్య, కర్నె రాములు, బి యఫ్ యు నాయకులు దేవి భారీ మల్సూర్, బీసీ జేఏసీ కన్వీనర్ పెరుగు వెంకటరమణ, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి వేములూరి భాస్కర్, భోజన జేఏసీ జిల్లా చైర్మన్ యాదవ సంఘం అధ్యక్షులు లిక్కి కృష్ణారావు, బహుజన జేఏసీ జిల్లా కన్వీనర్ రవీందర్ నాయక్, రిటైర్డ్ ఆడియో మాల మహానాయుడు మహిళా నాయకురాలు ఉపేంద్రమ్మ దేవి తదితరులు పాల్గొన్నారు.

# ముకునూరు పాలెంలో అంబేడ్కర్‌కు ఆదివాసుల నివాళులు

**నూగురు వెంకటాపురం,డిసెంబర్ 6(విజయం న్యూస్):** ఆదివాసి అస్తిత్వ పోరాట చైతన్య యాత్రలో భాగంగా ముకునూరు పాలెంలో మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివాసీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నవ నిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి మాట్లాడారు. అంబేద్కర్ ఆదివాసీలకు కల్పించిన చట్టాలు ,హక్కులు పాలకుల నిర్లక్ష్యం కారణంగా అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి కోసం ,భుక్తి కోసం ఆదివాసీల శతాబ్దాల పోరాటాలను గుర్తించిన ప్రధముడు అంబేద్కర్ అన్నారు. ఆదివాసీల సంరక్షణ కోసం రాజ్యాంగంలో ఐదు,ఆరు షెడ్యూల్స్ రూపొందించి ఆదివాసుల అభివృద్ధికి నాంది పలికారని అభివర్ణించారు. రాజ్యాంగంలో పొందు



పరిచిన హక్కులు నిర్వీర్యం అవడానికి నేటి పాలకులే కారణమన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ విధానాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ముకునూరు పాలెం ఆదివాసీల భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని అంశాన్ని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి వారికి ఊరట కలిగించారు. విజయ్, మహేష్ ,భవాని ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను అరికట్టుట అందరి బాధ్యత

◆ జిల్లా బాలికల సంరక్షణ అధికారి షేక్ లాల్

**కామేపల్లి డిసెంబర్ 06 (విజయం న్యూస్):** బాల్య వివాహాలను అరికట్టుట అందరి బాధ్యతని జిల్లా బాలికల సంరక్షణ అధికారి షేక్ లాల్ బి అన్నారు. మంగళవారం గరిడేపల్లిలో గ్రామస్థాయి బాలికల రక్షణ కమిటీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరములు నిండిన తర్వాతనే వివాహం చేయాలని అన్నారు. బాలికలకు గల హక్కులను, చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ రాంజీ, అంగన్వాడి సూపర్వైజర్ వెంకటమ్మ, పంచాయతీ సెక్రెటరీ ఎం. రాజ్ కుమార్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు జేబీ శౌరి

**(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి



పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం టిపిసిసి సభ్యులు జే బీ శౌరీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టినరోజును ద సింబల్ ఆఫ్ నాలెడ్జ్ (జ్ఞానానికి ప్రతీక) గా గుర్తించి ఆ రోజున ప్రపంచ దేశాలు జ్ఞానోత్సవాన్ని జరుపుకుంటున్నాయి అంతేకాకుండా చెప్పడం సులభం ఆచరించడం కష్టం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఎంతో ఉన్నతమైనటువంటి విలువను ఆచరించి తద్వారా యావత్ భారతదేశానికి పేరు తెచ్చినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకోవడం భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియ జేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, అల్లాడి నరసింహారావు, గరింపేట ఎంపీటీసీ కేసనబోయిన భద్రం, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బానోత్ కొటేష్ నాయక్, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, షాను, సందీప్, తదితరులు పాల్గొన్నారు...

## కొండబాలకు కనకమేడల పరామర్శ

◆ రాజేశ్వరమ్మ మృతికి కనకమేడల నివాళి

**ఖమ్మం, డిసెంబర్ 6:** తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు సతీమణి శ్రీమతి రాజేశ్వరమ్మ మృతి పట్ల ఎంపీ నామ క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ మంగళవారం సంతాపం తెలిపారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కొండబాల ఇంటికెళ్లి రాజేశ్వరమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండబాల కోటేశ్వరరావును, కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. దైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజేశ్వరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని , కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. కొండబాల కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, సామినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

◆ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 06 (విజయం న్యూస్):** కొత్తగూడెంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో, పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు నిరాకరించబడి మనుషులను మనుషులుగా చూడని ఈ సమాజంలో సమసమాజ స్థాపనకై మనకోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన మహానుభావుడు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని, దేశంలో సగ భాగమైన మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కావాలని హిందు కోడ్ బిల్లు పెడితే దాన్ని వ్యతిరేకించినందుకు తన మంత్రి పదవి రాజీనామా చేసి మహిళా పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. బీసీల కోసం, దళితుల కోసం, ఆదివాసీల కోసం, మహిళల కోసం, అందరికీ ఓటు హక్కు, చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఇలా అన్ని వర్గాల కోసం పోరాడి ఎన్నో హక్కులు సాధించిన అంబేద్కర్ అంటే అందరి వాడని ఇప్పటికైనా అర్థం చేసు



కోని ఐక్యతగా ముందుకెళ్లి బహుజనుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తోందని ఆ కుట్రలను తిప్పికొట్టాలంటే బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గంధం. మల్లికార్జున రావు, సాయి, మాలోత్ వీరు నాయక్, చేనిగారపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎంపీపీ

**తల్లాడ డిసెంబర్ 7 విజయం న్యూస్:** తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కొరకు సుమారు 40 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం ఉదయం వివిధ



గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు.

తల్లాడ మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ ప్రజల కబర స్థలం కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు పది లక్షల రూపాయలు, కొత్త వెంకటగిరి గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు, మిట్టపల్లి గ్రామ క్రైస్తవ సోదరులకు స్మశాన వాటిక ఫెన్సింగ్ కొరకు మూడు లక్షల రూపాయలు, అదేవిధంగా కింద చూపించిన గ్రామాలలో రోడ్ల నిర్మాణం కొరకు 22 లక్షల రూపాయలు, పినపాక గ్రామంలో మెటల్ రోడ్డు నిర్మాణం కొరకు రెండు లక్షల రూపాయలు, బాలపేట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు 3.0 లక్షల రూపాయలు కొత్త వెంకటగిరి గ్రావెల్ రోడ్డు నిర్మాణం కు 5 లక్షల రూపాయలు, ముద్దునూరు సిసి రోడ్డు నిర్మాణం కొరకు 7లక్షల రూపాయలు. మిట్టపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు 5లక్షల రూపాయలు ఆయా గ్రామాలలో రోడ్ల మరియు ఇతరత్రాభివృద్ధి పనుల నిర్మాణం కొరకు మొత్తం 40 లక్షల రూపాయలు ఎమ్మెల్యే వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో మండల అభివృద్ధికి నిధులు కేటాయింపు చేయించారని ఆయన పేర్కొన్నారు,

కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరులు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్న మన శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకు మా మండల ప్రజాప్రతినిధుల ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్, సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భద్రరాజు, రామానుజవరం సర్పంచ్ శీలం కోటిరెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి బిల్లుపాడు కలకోడిమ ఎంపీటీసీలు రుద్రాక్ష బ్రహ్మం ఆదూరి వెంకటేశ్వర్లు, తల్లాడ, పినపాక, లక్ష్మీపురం గ్రామాల ఉప సర్పంచ్‌లు గుండ్ల వెంకటేశ్వర్లు, వజ్రాల రామిరెడ్డి, శీలం ముత్తారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ తేళ్ళూరి రఘు, ఆయా గ్రామాల విడిసి చైర్మన్లు, ఐలూరి రామిరెడ్డి, ఐ. అంబేద్కర్, ఉదయ్ కుమార్ తదితరులు ఎమ్మెల్యే వెంకట వీరయ్య కు కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# నాచారం అడవిలో ఎలుగుబంటి సంచారం

◆ అడుగుజాడలు గుర్తింపు

◆ భయాందోళనలో ప్రజలు

◆ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**ఏన్కూరు, డిసెంబర్ 6(విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం నాచారం మేడేపల్లి అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తున్నది. మంగళవారం ఆ ప్రాంతానికి వెళ్లిన అటవీ



అధికారులకు ఎలుగుబంటి అడుగుజాడలు కనిపించాయి. గత రెండు రోజుల క్రితం ఇదే ప్రాంతంలో చిరుత పులి పాదముద్రలను గుర్తించిన అటవీ అధికారులకు అదే దారిలో ఎలుగుబంటి పాదముద్రలను గుర్తించారు. ఈ సంఘటనలతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఫలాల సమీపంలో ఈ జంతువులు సంచరిస్తున్నందున పరిసర గ్రామాల ప్రజలు, ప్రధానంగా




పశువులు, మేకలకాపర్లు అప్రమత్తంగా ఉండాలని, అటువైపు వెళ్ళవద్దని అటవీ అధికారులు హెచ్చరిస్తున్నారు. తల్లాడ అటవీ శాఖ డిఆర్ఓ శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎలుగుబంటి పాదముద్రలను గుర్తించారు. ఒకవైపు చిరుత పులి, మరోవైపు ఎలుగుబంటి సంచరిస్తుండడంతో సమీప గ్రామాల ప్రజలు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వ్యవసాయ కూలి పనులకు వెళ్లే కూలీలు, రైతులు మరింత భయాందోళన చెందుతున్నారు. చిరుత పులి, ఎలుగుబంటి సంచారం, భద్రతపై అటవీ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు.

# జర్నలిస్టులను ఆదుకోవాలి

- కోర్టు తీర్పిచ్చినా ఇళ్లస్థలాలు ఇవ్వట్లే
- వృత్తి భద్రత లేదు..కనీస వేతనం లేదు
- జర్నలిస్టు బంధు అమలు చేయాలి
- జర్నలిస్టుల డిమాండ్లన్నీ నెరవేర్చాలి
- జర్నలిస్టుల సమస్యలపై సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ధర్నానుద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, డిసెంబర్ 6(విజయం న్యూస్):** జర్నలిస్టు వృత్తి గౌరవ ప్రద మైనా.. సమాజానికి వారు చేస్తున్న సేవలు గొప్పవైనా... పాత్రికేయులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారని అటువంటి జర్నలిస్టులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ అధ్యక్షతన చేపట్టిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన భద్రత లేదన్నారు. 90శాతానికి పైగా జర్నలిస్టులు పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు చెందినవారే అయినందునా వారిని ఆదుకో వాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలను తమ పార్టీ రాష్ట్ర నాయకత్వం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిందన్నారు. జనవరిలో జర్నలిస్టుల సమస్యలపై మరింత ఉధృతంగా ఆందోళనలు నిర్వహిస్తా మన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్లస్థలాలు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు, దళితజర్నలిస్టులకు దళితబంధుతో పాటు జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వేపాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. జీవో నంబర్ 239ని సవరించి ఆర్ఎన్ఐతో నిర్వహిస్తున్న చిన్న పత్రికలనూ ఎంప్యానల్లో చేర్చాలన్నారు. డిజిటల్ మీడియా సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, మహిళా జర్నలిస్టులకు రక్షణ చట్టం చేయాలని, డెస్క్ జర్నలిస్టులకు ఉద్యోగభద్రతతో పాటు ఆరున్నర గంటలకు మించి పనిచేయించొద్దని డిమాండ్ చేశశారు. యాడ్స్, సర్క్యులేషన్ పేరుతో జర్నలిస్టులను వేధింపులకు గురిచేయొద్దని కోరారు. మంత్రి అజయ్ చొరవ తీసుకుని జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. జర్నలిస్టుల సంఖ్య తక్కువే కదా...! వారి సమస్యను పక్కకు పెట్టాలనే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తే జనవరి నుంచి మిగిలిన కార్మికుల మాదిరిగానే జర్నలిస్టుల తరఫునా సీపీఐ(ఎం) ఉధృతంగా ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.



**- పలు జర్నలిస్టు, వివిధ సంఘాల మద్దతు**

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నాకు వివిధ జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే (ఐజేయూ)), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్), తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ (టీవీజేఏ), తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ)తో పాటు విద్యావంతుల వేదిక మద్దతు ప్రకటించాయి. మజిదీయా కమిషన్ సూచన మేరకు వేజ్‌బోర్డు అమలు చేసి జర్నలిస్టులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ డిమాండ్ చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుకు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యాలు పరిష్కరించాలని టీడబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. 90శాతానికి పైగా పేద, మధ్యతరగతి వర్గాల జర్నలిస్టులున్న నేపథ్యంలో వారిని ఆర్థికంగా, వృత్తిపరంగా ఆదుకోవాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకులు గుద్దేటి రమేష్‌బాబు, రాంబాబు అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను సైతం నేరుగా వర్కింగ్ జర్నలిస్టులుగా పరిగణించాలని సీనియర్ జర్నలిస్టు ఎన్.వెంకట్రావ్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాలు, ఇళ్ల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని మరికొందరు సీనియర్ జర్నలిస్టులు ఏనుగు వెంకటేశ్వర్లు, వనం వెంకటేశ్వర్లు, మైసా పాపారావు, వెంకట్రావ్, నారాయణ, కనకం సైదులు, పారుపల్లి కృష్ణారావు, పురుషోత్తం, మురళి, తదితరులు ప్రశ్నించారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు. జర్నలిస్టు వృత్తిపై చివరగా కట్టెకోల చిననర్సయ్య వినిపించిన కవిత ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, బండి రమేష్, బంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్‌రెడ్డి, భూక్యా శ్రీనివాస్, యర్రా శ్రీనివాస్, వివిధ జర్నలిస్టు యూనియన్ నాయకులు సాతుపాటి రాము, బాలకృష్ణ, మోహన్‌రావు, డి.వెంకటేశ్వర్లు, ఆవుల రామారావు, కర్ణబాబు, సాయిరాఘవ, శ్రీధర్, విష్ణు, అప్పారావు, మాధవ్, గణేశ్, రాఘవ, పి. శ్రీనివాస్, జక్కుల వెంకటరమణ, సాయి, నాగుల్‌మీరా, జీఎన్ స్వామి, గంగాధర్, మాధవరావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.







# హోంగార్డుల సేవలు అనిర్వచనీయం : పోలీస్ కమిషనర్

- వారందరు రోల్ మోడల్ పాత్ర పోషిస్తున్నారు
- ఘనంగా ఖమ్మంలో 60వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** సమాజంలో రోల్ మోడల్ పాత్ర పోషిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సేవలు అనిర్వచనీయమని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. 60వ హోంగార్డు ఆవిర్భవ దినోత్సవం మంగళవారం పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ముందుగా హోంగార్డు ఆఫీసర్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ కమాండర్ గా వేంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ విధులకు సహకారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డు ఆర్గనైజేషన్ ప్రస్తుత సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని ఇదే స్ఫూర్తితో వృత్తి సామర్థ్యాన్ని పెంపొందిస్తూ.. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. నేర నియంత్రణలో, శాంతిభద్రలు, ట్రాఫిక్ నియంత్రణ, బ్లూకోల్ట్స్, పెట్రోల్‌కార్ డ్రైవర్లు కార్యాలయాల భద్రత, రాత్రి గస్తీ, బందోబస్తు విధులు నిర్వహిస్తూ కీలకమైన బాధ్యతలు చేపడుతున్నారని కొనియాడారు. కోవిడ్ సమయంలో సైతం ఫ్రంట్ లైన్ వారియర్ గా కీలకపాత్ర పోషించారని అన్నారు. ఇటీవల కాలంలో ఇద్దరు హోంగార్డులు గుండెపోటుతో మరణించడం దురదృష్టకరమని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విధిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఆనంతరం వాలీబాల్ ,టాగ్ ఆఫ్ వార్, మ్యుజికల్ చైర్ క్రీడలలో గెలుపొందిన హోంగార్డు ఆఫీసర్లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ఒ%ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఖమ్మం రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, సీసీఎస్ ఏసీపీ రవి, సిఐలు చిట్టిబాబు , సర్వయ్య, రామకృష్ణ ,ఆశోక్ కుమార్, ఆర్ఐ లు శ్రీశైలం ,రవి,తిరుపతి పాల్గొన్నారు.



